క్లుప్తంగా

ఎమ్మెల్యేకు సన్మానం
పెర్కిట్: ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డిని బీజేపీ నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్, జెస్సు అనిల్, ద్యాగ ఉదయ్, ఆకుల రాజు, జక్కం పోశెట్టి, వేణు, యుగందర్, ప్రకాశ్, కిరణ్, లింగన్న, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల పొలం బాట
పెర్కిట్: ఆర్మూర్ మండలం మంథని గ్రామంలో విద్యుత్ అధికారులు మంగళవారం పొలం బాట కార్యక్రమం చేపట్టారు. అధికారులు పొలాల్లో స్తంభాలను సరి చేయడం, వదులుగా ఉన్న విద్యుత్ తీగలను స్ట్రింగింగ్ చేసి సమస్యలను పరిష్కరించారు. ట్రాన్స్‌కో డీఈ హరిశ్చంద్, ఏడీఈ శ్రీధర్, ఏఈ శ్రావణ్, లైన్‌మన్ శ్రీనివాస్ యాదవ్, రైతులు పాల్గొన్నారు.

పేదలకు బియ్యం పంపిణీ
ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని విద్యాహైస్కూల్‌లో మంగళవారం రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 'అవ్వకు బువ్వ' కార్యక్రమాన్ని చేపట్టారు. పేదలకు ఐదు కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు ఖాందేశ్ శ్రీనివాస్ విద్యా ప్రవీణ్ పవార్, జిందం నరహరి, విద్యా గోపి కృష్ణ, ఎ శ్రీకాంత్, గోనె శ్రీధర్ పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల వితరణ


బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2001-02 పదో తరగతి పూర్వ విద్యార్థులు అందించిన క్రీడా దుస్తులను హెచ్‌ఎం రాజేంద్రకుమార్ 99 మంది విద్యార్థులకు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిర్లింగాల ప్రదర్శన
ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో శ్రావణమాసం సందర్భంగా బ్రహ్మకుమారీస్ రాజయోగ మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ద్వాదశ జ్యోతిర్లింగాల దివ్య దర్శనం మంగళవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మోహన్‌దాస్, లింగా గౌడ్, రమాకాంత్, బ్రహ్మకుమారీలు దీప, వనజ, బ్ర హ్మ కుమారి, బ్రహ్మ కుమారులు పాల్గొన్నారు.

కరాటే శిక్షకుడికి సన్మానం


నవీపేట: మండలంలోని మోకన్‌పల్లిలో కేజీబీవీ విద్యార్థులకు ఉచితంగా కరాటే శిక్షణ ఇచ్చిన బోధన్‌కు చెందిన ఒకినోవా కరాటె సంస్థ మాస్టర్ అశోక్ రోడెను విద్యార్థులు మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి రమా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు వేయించిన నాయకులు
వర్ని: మండల కేంద్రం నుంచి తగిలేపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా చెడిపోయింది. దీంతో స్పందించిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం సొంత ఖర్చులతో రోడ్డును వేయించారు. రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎలమంచిలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సత్యనారాయణపురం నుంచి తగిలేపల్లి వరకు రోడ్డు వేయించారు.

రుణమాఫీకి చర్యలు చేపట్టాలి


బోధన్: రైతులకు రూ.లక్షా50 వేలు ఏకకాలంలో చేసినట్టు ప్రభుత్వం చెబుతోందని, క్షేత్రస్థాయి చాలామంది అర్హులైన రైతులకు రాలేదని బీఆర్ఎస్ నాయకులు మంగళవారం తెలిపారు. నాయకులు రవి శంకర్ గౌడ్, సంజు పటేల్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు.

సీపీఐ నాయకుల ధర్నా
ఆర్మూర్‌టౌన్: అధికార దుర్వినియోగం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఐ నాయకులు మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, మున్సిపల్ అధికారి శేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి ఎ సాయిలు, నర్సయ్య, శ్రీకాంత్, నరేశ్, శ్రీను, మంగ, రమేశ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు అవగాహన సదస్సు


భీమ్‌గల్: మండలంలోని పల్లికొండ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వర్డ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు కౌమర దశలో వచ్చే మార్పులపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సంస్థ మానిటరింగ్ కో-ఆర్డినేటర్ రాజు, లావణ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జయశంకర్ సార్‌కు ఘన నివాళి

- గ్రామాల్లో ఘనంగా జయంతి వేడుకలు
- విద్యార్థులకు నోట్‌బుక్స్, పండ్లు పంపిణీ



వేల్పూర్ మండలం పచ్చలనడ్కుడలో..



బాల్కొండలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

సాక్షి, నెట్‌వర్క్: పుట్టుక నీది.. చావు నీది బ్రతుకంతా తెలంగాణది అంటూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్‌సార్ అని పలువురు వక్తలు పలు సభల్లో అన్నారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను అన్ని వర్గాల ప్రజలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చోట్ల ఆయన చిత్రపటాలు, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాల్కొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, ఆర్మూర్‌లో ఎమ్మెల్యేలు రాకేశ్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, నందిపేటలో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నవీపేట మండలం దర్యాపూర్ ప్రాథమిక పాఠశాలలో జన వికాస్ సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు పోశెట్టి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.



ఆర్మూర్‌లో ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి



నందిపేటలో మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, నాయకులు



దూపల్లి హైస్కూల్‌లో ఎంఈవో, ఉపాధ్యాయులు



మాక్లూర్ ఎంపీడీవో కార్యాలయంలో..



ముప్కాల్‌లో ఎంపీడీవో, అధికారులు



ఎడపల్లి ఎంపీడీవో కార్యాలయంలో..



వర్నిలో విశ్వబ్రాహ్మణ నాయకులు



ఆర్మూర్ గురుకుల డిగ్రీ కళాశాలలో నివాళి అర్పిస్తున్న విద్యార్థినులు



భీమ్‌గల్ మండలం బాబాపూర్ ప్రభుత్వ పాఠశాలలో..



నవీపేటలో నోట్‌బుక్స్ అందజేస్తున్న జనవికాస్ సేవా సంస్థ సభ్యులు

నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు

- ఎమ్మెల్యేలు రాకేశ్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ ప్రజలకు 20 ఏళ్ల వరకు నీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యమంతో అమృత్ 2.0 ఆర్మూర్‌లో పట్టణ ప్రాజెక్టును ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆర్మూర్ పైడిరాకేశ్‌రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని అమృత్ 2.0 పథకంలో భాగంగా రూ. 43కోట్లతో నిర్మించనున్న వాటర్ ట్యాంకుల స్థల ఏర్పాట్లను ఎమ్మెల్యేలు కలెక్టర్ రాజీవ్‌గాంధీహన్మంతుతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత పాలకుల హయాంలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో అభివృద్ధికి బాటలు వేయనున్నట్లు పేర్కొన్నారు. 36వ వార్డులోని సిద్దులగుట్ట, హౌసింగ్‌బోర్డు కాలనీతో పాటు పలు ప్రాంతాల్లో వాటర్ ట్యాంక్ నిర్మాణ స్థలాలను పరిశీలించారు. అంతకు ముందు మున్సిపల్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యేలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆర్మూర్ పట్టణంలో ప్రభుత్వ భూములను కొందరు ఆక్రమించి నిర్మాణలు చేపడుతున్నారని వారిపై తగు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య, వైస్ చైర్మన్ షేక్ మున్ను, ఉర్దు అకాడమి చైర్మన్ తాహెర్, వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రాజు, భూమేశ్, ఏసీపీ బస్వారెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



గోవింద్‌పేట్‌లో మొక్కలు నాటుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్



మాదాపూర్‌లో జెడ్పీ మాజీ చైర్మన్ విఠల్‌రావు, మండల ప్రత్యేక అధికారి ముత్తెన్న



కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్‌లో అధికారులు



కందకుర్తిలో ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్



ఘన్‌పూర్‌లో కార్మికులను సన్మానిస్తున్న డీపీవో



నాగాపూర్‌లో అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో



మీనార్‌పల్లిలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి

పెర్కిట్/ మాక్లూర్/ ధర్పల్లి/ బోధన్ రూరల్/ వర్ని(చందూర్, మోస్రా)/ బాల్కొండ/ కమ్మర్‌పల్లి/ రెంజల్/రుద్రూర్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని పలువురు అధికారులు అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని మండలాల్లో అధికారులు మంగళవారం మొక్కలు నాటారు. ఆర్మూర్ మండలంలోని గోవింద్‌పేట్ పీహెచ్‌సీలో డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్, మాక్లూర్ మండలంలోని మాదాపూర్‌లో జెడ్పీ మాజీ చైర్మన్ విఠల్‌రావు, ప్రత్యేక అధికారి జె ముత్తెన్న, ఎంపీడీవో క్రాంతి మొక్కలు నాటారు. బోధన్ మండలంలోని మీనార్‌పల్లి, భవానీపేట్ గ్రామాల్లో చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమ పనులను మండల ప్రత్యేకాధికారి తరుణ్‌కుమార్ పరిశీలించారు. చందూర్ మండలంలోని ఘన్‌పూర్‌లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వృద్ధ కార్మికులు చేస్తున్న పనులను జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్ అభినందించి సన్మానించారు. నగదు పారితోషకాన్ని అందజేశారు. మోస్రా మండలంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను బోధన్ డీఎల్‌పీవో మధుకర్ పరిశీలించారు. బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలోని గ్రామాల్లో రెండవ రోజు 'స్వచ్ఛదనం-పచ్చదనం' కొనసాగింది. పనులను ఎంపీడీవోలు విజయ్‌భాస్కర్‌రెడ్డి, మజాఫరొద్దీన్, వనజ పర్యవేక్షించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. మొక్కలు నాటి, శ్రమదానం చేశారు. మురికి కాలువ వెంబడి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. కమ్మర్‌పల్లి మండలంలో తాగు, వర్షపు నీరు సంరక్షణ, ఇంకుడు గుంతలపై డీఆర్‌డీవో రాజాగౌడ్, ఎంపీడీవో రాజశ్రీనివాస్, ఐకేపీ ఏపీఎం కుంట గంగాధర్, ఈజీఎస్ ఏపీవో విద్యానంద్, అధికారులు అవగాహన కల్పించారు. మొక్కలు నాటారు. రెంజల్ మండలంలోని కందకుర్తిలో ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్‌తో పాటు సూపరింటెండెంట్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సతీశ్ మొక్కలు నాటారు. నీలా ప్రభుత్వ పాఠశాలలో కార్యదర్శి విద్యార్థులకు మొక్కల సంరక్షణపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. రుద్రూర్ మండలంలోని కోటగిరి, కొత్తపల్లి గ్రామాల్లో చేపడుతున్న పనులను కోటగిరి ఎంపీడీవో మనోహర్‌రెడ్డి పరిశీలించారు. అధికారులతో కలిసి మొక్కలు నాటారు. గ్రామాల్లో క్లోరినేషన్, శానిటేషన్ పనులు చేపట్టాలని జీపీ సిబ్బందికి సూచించారు.

సాంకేతిక విద్యను పటిష్టం చేసేందుకు కృషి

నవీపేట: సాంకేతిక విద్యను మరింత పటిష్టం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలను మంగళవారం సందర్శించారు. విద్యార్థులు, లెక్చరర్‌ల హాజరు రిజిష్టర్‌లను పరిశీలించారు. సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, నాయకులు గడుగు గంగాధర్, శ్రీనివాస్‌గౌడ్, గోవర్ధన్ రెడ్డి, మహిపాల్‌రెడ్డి, చల్ల రవీందర్ ఉన్నారు.



విద్యార్థుల నోట్ బుక్కులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

బాధిత కుటుంబాలకు పరామర్శ

కమ్మర్‌పల్లి: మండలం ఉప్లూర్‌లో పలువురు బాధిత కుటుంబాలను బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. నాయకులు దేవేందర్, నరేందర్, అనిల్, శేఖర్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం

బాల్కొండ: మెండోరా మండల కేంద్రానికి చెందిన మాకూరి వినోద్ బ్రెయిన్‌లో మృతి చెందడంతో బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి రూ. పదివేల ఆర్థికసాయాన్ని అందజేశారు. మండల కేంద్రంతో పాటు, పోచంపాడ్‌లో, బాల్కొండ మండలం జలాల్‌పూర్‌లో పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు.



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

మిషన్ భగీరథ సంపును పరిశీలించిన ఎమ్మెల్యేలు

బాల్కొండ: ఆర్మూర్ మున్సిపల్ నీటి సరఫరాకు మండల కేంద్రంలో నిర్మించిన మిషన్ భగీరథ సంపును బోధన్, ఆర్మూర్ ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, పైడి రాకేశ్‌రెడ్డి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుతో కలిసి మంగళవారం పరిశీలించారు. డీసీసీ బీ చైర్మన్ రమేశ్‌రెడ్డి, అధికారులు ఉన్నారు.

పోస్టల్ స్కీంలపై అవగాహన

బాల్కొండ: ముప్కాల్ మండలం వేంపల్లిలో పోస్టల్ స్కీంలపై ఆర్మూర్ డివిజన్ పోస్టల్ ఏఎ స్పీ శ్రావణ్‌కుమార్ మంగళవారం అవగా హ న కల్పించారు. పంచాయతీ కార్యదర్శి రాజ్యలక్ష్మి, హెచ్‌ఎం శ్రీ నివాస్, బీపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల జీవన భృతి పెంచాలి



నందిపేట్: బీడీ కార్మికులకు జీవనభృతి పెంచాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఐఎఫ్‌టీయూ నిజామాబాద్ ఆధ్వర్యంలో బీడీ కార్మికులు మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ఆనంద్ కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో డి రాజేశ్వర్, సాయి రెడ్డి, కె గంగాధర్, కార్మికులు పాల్గొన్నారు.

ఎన్నారై పాలసీని అమలు చేయాలి

పెర్కిట్: గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నారై పాలసీని అమలు చేసేలా చూడాలని ప్రవాస భారతీయుల హక్కుల, సంక్షేమ వేదిక అధ్యక్షుడు కె నర్సింహ నాయుడు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆర్మూర్‌లో అభివృద్ధి పథకాల స్థల పరిశీలనకు వచ్చిన ఎమ్మెల్యేను అంకాపూర్‌లోని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి నివాసంలో నర్సింహనాయుడు కలిసి వినతి పత్రం అందజేశారు.

గద్దర్ వర్ధంతి సభ

నందిపేట్: మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు గద్దర్ ప్రథమ వర్ధంతి సభను మంగళవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నాయకులు కె గంగాధర్, దేవన్న, బైన చిన్న మల్లయ్య, సతీశ్, నాగభూషణ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

భీమ్‌గల్‌లో క్రీడా పోటీలు

భీమ్‌గల్: క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అన్నారు. మందుల హన్మాండ్లు స్మారకార్థం మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి ర్యాంకింగ్ క్యారం బోర్డు క్రీడా పోటీల ముగింపు వేడుకలకు ఆయన హాజరయ్యారు. విజేతలకు బహుతులు అందజేశారు. నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌కు వినతి

ఆర్మూర్‌టౌన్: రైతులకు విత్తనాభివృద్ధి సంస్థ ద్వారానే విత్తనాలు అందించాలని కోరుతూ ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు భూమయ్య రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆకుల పాపన్న, సూర్య శివాజీ, దేశెట్టి సాయి రెడ్డి, రాపాని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో తల్లిపాల వారోత్సవాలు

బోధన్/ రుద్రూర్/ వర్ని: పట్టణంలోని దాల్ గల్లీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆసియా, అంగన్‌వాడీ టీచర్లు శారద, తాహెర్, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు. పోతంగల్ మండలం, రుద్రూర్ మండలం సులేమాన్‌నగర్, మోస్రా మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు, చిన్నారులకు అన్న పాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్ వైజర్‌లు శ్రీలత, సుమలత, సిబ్బంది, పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

రెంజల్: మండలంలోని బాగేపల్లికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు రీజనల్ మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. మాజీ సర్పంచ్ పాముల సాయిలు, గ్రామ అధ్యక్షుడు ఆటో సాయిలు, గ్రామ పెద్దలు గోపాల్, సాయాగౌడ్ పాల్గొన్నారు.

విరాళాల సేకరణ

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రంలో వాయనాడు జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు వరదల్లో కొట్టుకుపోయిన బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ చేపట్టారు. నాయకులు పల్లపు వెంకటేశ్, కుతాడు ఎల్లయ్య, రవి, ఓంకార్, పోశెట్టి, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నందిపేట్: మండలంలోని పలు గ్రామాల బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట పార్టీ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

ఏసీపీకి సన్మానం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో ఏసీపీ బస్వారెడ్డిని జీజీ ఫౌండేషన్ సభ్యులు మంగళవారం సన్మానించారు. అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొందడం సంతోషంగా ఉందని సభ్యులు పేర్కొన్నారు. ఫౌండేషన్ అధ్యక్షుడు లయన్ నివేదన్ గుజరాతి, సభ్యులు దయానంద్, ప్రవీణ్ పవార్, జెస్సు ఆనంద్, బొచ్కర్ వేణు, బెల్దారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన ఇల్లు

మాక్లూర్: కురుస్తున్న వర్షాలకు మండలంలోని గొట్టిముక్కల గ్రామానికి చెందిన గంగారాం నివాసపు ఇల్లు మంగళవారం కూలిపోయింది. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

బోనాల పండుగ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో మంగళవారం బోనాల పండుగ నిర్వహించారు. రోటరీ అధ్యక్షుడు రజనీశ్ కిరాడ్, ఈరవత్రి రాజశేఖర్, రాస ఆనంద్, పిట్ల శశిధర్, ఈరవత్రి రాజశేఖర్, ఖాందేశ్ సత్యం, పాఠశాల హెచ్‌ఎం లక్ష్మణ్, ఉపాధ్యాయులు సునీత, అశోక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

కమ్మర్‌పల్లి/ వేల్పూర్: కమ్మర్‌పల్లి మండలంలోని చౌట్‌పల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఎంఈవో ఆంధ్రయ్య మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో సీఆర్‌పీ అంజయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. వేల్పూర్, పచ్చలనడ్కుడ ఉన్నత పాఠశాలల నుంచి బదిలీపై వెళ్తు న్న ఉపాధ్యాయులను హెచ్‌ఎం సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు రాజన్న, రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పైపులైన్ లీకేజీ పరిశీలన



ఎడపల్లి: మండలంలోని జానకంపేట్ సమీపంలో జిల్లా కేంద్రానికి తాగునీరు సరఫరా చేసే పైప్‌లైన్ లీకేజీ కావడంతో కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్ మకరంద్ మంగళవారం పరిశీలించారు. జిల్లా కేంద్రానికి ఇరవై రోజులుగా తాగు నీరు తక్కువగా వస్తుండటాన్ని గమనించిన సిబ్బంది పైప్‌లైన్ లీకేజీ అయినట్లు గుర్తించారు. విషయం తెలుసుకున్న కమిషనర్ లీకేజీ ప్రాంతాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 -	రాయన్ (తెలుగు) - 12.15, 7.10 కల్కి 2898 ఏడీ(తెలుగు) - 3.25, 10.20
స్క్రీన్-2 -	డెడ్‌పూల్ 3డీ (తెలుగు)- 10.00, 4.00, 10.00, బడ్డీ (తెలుగు) 1.00, 7.00
స్క్రీన్-3 -	యావరేజ్ స్టూడెంట్ నాని (తెలుగు) - 1.45, -తిరగబడర సామీ (తెలుగు) 7.20,- రాయన్(తెలుగు) 10.30
స్క్రీన్-4 -	శివం భజే (తెలుగు) - 11.00, 1.45 7.35, 10.20, ఉషా పరిణయం (తెలుగు) 4.30

లోవోల్టేజీ సమస్యను పరిష్కరించాలి



అధికారులకు సమస్యలు విన్నవిస్తున్న వినియోగదారులు

పెర్కిట్: పెర్కిట్‌లో నెలకొన్న విద్యుత్ లోవోల్టేజీ సమస్యను పరిష్కరించాలని రైతులు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో మంగళవారం పెర్కిట్, బాల్కొండ, ముప్కాల్, మెండోర మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులతో అధికారులు 'విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక చైర్మన్ ఎస్ రామకృష్ణ, మెంబర్ ఫైనాన్స్ ఎల్ కిషన్, ఫోర్త్ మెంబర్ ఎం రాజా గౌడ్ హాజరయ్యారు. వినియోగదారులు ఆయా మండలాలల్లో నెలకొన్న సమస్యలను సభ్యుల దృష్టికి తీసుకురాగా త్వరగా వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఈ హరిశ్చంద్, ఏడీఈ రాజేశ్వర్, నాలుగు మండలాల ఏఈలు పాల్గొన్నారు.